క వి త్వం

# రగిలే వీలుందని

హెచ్చార్కె



# రగిలే వీలుందని



హెచ్చార్కె



# Ragile Veelundani

A Collection of Telugu Poems by
**HRK**

First Edition : December 2015

© Poet

HRK
C/o K. Chandra Reddy,
Prasanthi Vidya Nikethan,
NGOs colony, Vanasthalipuram,
Hyderabad.
hrkkodidela@gmail.com
phone: 9849919895.

Cover : Ramanajeevi

Book Design :
Brahmam Bhavana Grafix,
Hyderabad, 98482 54745

Published by
Palapitta books
F-2, Block-6. MIG-II
APHB, Baghlingampally
Hyderabad-500 044
email: palapittabooks@gmail.com
PH: 040-2767 8430

Printed at :
Marvellous Printers,
Nallakunta, Hyderabad

For Copies :
Navachetana, Navatelangana,
Vishalandhra, Prajashakti,
Navodaya, Palapitta

For e-book : www.kinige.com

Rs. 60/-

# 1. రగిలే వీలుందని...


| | | | |
|---|---|---|---|
| 2. | మౌన రాగం | ... | 7 |
| 3. | గడ్డ కట్టిన జలపాతం | ... | 9 |
| 4. | ఐతే సరే | ... | 11 |
| 5. | ఎందు కివాళ | ... | 12 |
| 6. | భిక్షుక భోజనం | ... | 13 |
| 7. | గుడ్ బై, ఫార్ ఎ వైల్ | ... | 15 |
| 8. | ఇంటి గోడ ఇతిహాసం | ... | 16 |
| 9. | ఏడవకు అమ్మా! | ... | 18 |
| 10. | ఇంకో రాత్రి | ... | 20 |
| 11. | వికృతి | ... | 21 |
| 12. | చావు అంచున తెలుసుకున్నది | ... | 22 |
| 13. | ఎక్కడికి? | ... | 24 |
| 14. | ఈ పేజీ తిప్పెయ్ | ... | 25 |
| 15. | రాత్రంతా | ... | 27 |
| 16. | లోపలి వాడు | ... | 29 |
| 17. | కుదరదు | ... | 31 |
| 18. | నువ్వు నేనై | ... | 32 |
| 19. | నేనూ నా సీతాకోచిలుకా | ... | 34 |
| 20. | నిజం | ... | 36 |
| 21. | నువ్వూ నేనూ ఊరు | ... | 37 |
| 22. | లేదు | ... | 38 |
| 23. | నేరూడా! | ... | 39 |
| 24. | గుమ్మడి కొండ | ... | 40 |
| 25. | నువ్వు నా అ/శాంతి | ... | 41 |
| 26. | చెప్పనా... | ... | 43 |
| 27. | నువ్వు రా | ... | 45 |
| 28. | ఎవర్రా? | ... | 46 |
| 29. | ఉంటావు | ... | 47 |
| 30. | వడిసెల | ... | 48 |
| 31. | గాథ | ... | 49 |
| 32. | ఎక్కడ | ... | 51 |
| 33. | లోయలో ఆకాశం | ... | 52 |
| 34. | నుసి | ... | 53 |
| 35. | నువ్వు | ... | 55 |
| 36. | కొంచెం కారం కొంచెం ఉప్పన | ... | 57 |
| 37. | అందుకే వినను | ... | 59 |
| 38. | అడివి గుర్తొచ్చి... | ... | 60 |
| 39. | దూరమూ దగ్గరా – 1, 2 | ... | 61 |
| 40. | సర్ప స్పర్శ | ... | 64 |
| 41. | ఒక పోస్ట్ మార్టెమ్ | ... | 66 |

42. ఒక పుట్టినరోజు ... 67
43. కళ్లు పొడుచుకోవాల్సినప్పుడు ... 68
44. ఎప్పుడు? ... 69
45. రాత్రంతా కలత ... 70
46. పువ్వులతో ఉంటానిక ... 72
47. అనుచరణం ... 74
48. ఇరుకు ... 75
49. మజిలీ ... 77
50. నువ్వు ... 78
51. భగవంతుడు ... 80
52. గాయపరచని మాట కోసం ... 81
53. తలలు తెగిపడుతున్నప్పుడు ... 83
54. వరం ... 85
55. రీ విజిటింగ్ విపశ్యన ... 87
56. అవసరం ... 89
57. జెండా ... 91
58. స్థలానికి సలాం ... 93
59. ఎవరు ఎప్పుడు ఎందుకు ఎలా... 95
60. భయం, దిగులు ... 97
61. పేర్లూ నువ్వూ ... 99
62. బుడగలు పూదే పాప ... 101
63. పర్వతాలూ పక్షులు ... 103

# రగిలే వీలుందని

హృదయం వుండాల్సిన చోట ఒక శిల, ఎప్పటిదో ఒక శీతలీకృత వాంఛ

చూస్తూ వుండిపోతాన్నేను కొన్ని దినాలో యుగాలో, రెండూ ఒకటే నని
చీకట్లో చుక్కలు పొడుస్తాయి, కాంతిలో మునిగిపోతాయి; ఈలోగా కాసేపు
చందమామలో అందం చూసుకుని అంధకారం మురిసి మురిసిపోతుంది

ఏమీ జరగడం లేదని కాదు, చాల జరుగుతోంది
చుట్టూరా మనుషులు పెరుగుతూనే ఉన్నారు
తిరుగుతూనే వున్నారు నేను వాళ్ల కేంద్రమైనట్లు
నేనూ తిరుగుతూనే వున్నాను రహస్య జాలమేదో
నన్నొక విరామమెరుగని బొంగరం చేస్తూనే వుంది
పచ్చని బతుకు ముక్కలు ముక్కలుగా విడిపోయి
కళపెళ మరుగుతూ వుండడాన్నీ చూస్తున్నాను
ఏమీ జరగడం లేదని కాదు, చాల చాల జరుగుతోంది
ఒక నొప్పి, ఔను, అదేమిటో మీకు చెప్పాలని వుంది

ఆ పక్కగా ఓర నడకలతో, ఒక తీపి బాధ కూడా నడిచి పోతుంది
ప్రతి రోజూ సూర్యోదయానికి కాస్త ముందు రెప్పలు విచ్చీ విచ్చని

పువ్వుల్లా నవ్వే కళ్లలో కొన్ని మిగులు కలలు
తలుపు బయట ఎవరో ఎదురు చూస్తున్నారని
లేచి చూస్తే ఎవరూ వుండరు, వున్నారనుకుని వెళ్తానా, వుండరు
అన్నిటినీ చుట్టుముట్టి, ఆ ముట్టడిని ఎలా ముగించాలో తెలియని
పరాయి మనస్సొకటి గుమ్మం ముందు అలా కూర్చుని వుంటుంది
పగలయినా, రాత్రయినా, వెన్నెట్లో కూడా... చివరి కెవరూ వుండ

రయినా, తెలవారు ఝూము అంటే కొంచెం ఇష్టం, అదొక్కటే నాది,
ఆ కాస్త నాకు వదిలెయ్యమని, ఎవరెవరికో చెప్పాలని వుంటుంది.

చెట్టు వున్నన్నాళ్లు ఒక పువ్వు రాలితే మరొకటి పూస్తుందని
కట్టె వున్నన్నాళ్లు ఒక మంట ఆరితే మరొకటి రగిలే వీలుందని

చెప్పాలని వుండటాన్ని ఎవరూ దోచుకోలేరు, అదొక్కటే భరోసా.
పగలూ, రాత్రీ, వెన్నెల ఆకాశం... అన్నిటా విస్తరించిన పెను చీకటి
బిగి కౌగిట, అది... అదొక్కటే... అదొక్కటే

29-10-2013

# మౌన రాగం

అంతకు ముందు

ఎంతటి చీకటీ నీ కంటిని కప్పలేక వెలవెల పోతుంది
చీకటిలో నీ ఒంటరి స్థలం నీడలు నీడలై కదుల్తుంది
ఒంటరి తనం ఒక మనిషై... కాదు... ఒకే సారి చాల మంది మనుషులై
ఒకరినొకరు కోసుకుంటూ, తోసుకుంటూ, తొక్కుకుంటూ తిరుగుతారు
ప్రతి కదలికకు అసహనంగా కదిలి మళ్లీ సర్దుక్కూర్చోవాలనుకుంటావు
ఒరిగి ఆనుకోడానికి ఎవరేనా వుంటే బాగుంటుందని అనుకుంటావు
ఎవరూ లేరనే క్రోధపు గాయం మీద కట్టు-గుడ్డ అతుక్కుపోతుంది
ఏం చెబుతావు ఎవరికైనా; ఎవరైనా ఏదైనా వచ్చి నిన్ పలకరించినా

ఎక్కడో ఎవరో పాడుతున్నారు, అవి పదాలు కావు, వాటికి భాష లేదు
చెవులు వింటాయి ఏంటా అని, అందులో పదాలేమిటా అని  జిజ్ఞాస
జిజ్ఞాస కూడా కరిగిపోతుంది, తెలుసుకోవాలని అనిపించదు, అయినా
మొదట కొద్దిగా మెత్త బడతావు, మొదట్లో చాల కొద్దిగానే. నీదైన ఒక
మెత్తనితనం బుగ్గల మీద ముద్దు పెడుతుంది, అమ్మ గుర్తుకొస్తుంది
కాస్త కరుగుతావు, బీచిలో మొదటి సారి వీచిన పైటకు పరిమళించిన
రెండు చిన్ని వెన్న ముద్దలకు నీలో కరిగినది అదేదో ఇదే కావచ్చు

## ఇక నువ్వు ఉండవు

చూడాలనుకుని చూడని మంచు భూములు
ముట్టుకోవాలనుకుని ముట్టుకోని లావణ్యాలు
ఊరూ పేరు తెలియని పూవుల వాసనలు
దూరమైన మనుషుల కన్నుల కాంతులు
నులివెచ్చని కన్నీటిలో ఓలలాడే వూహలు
నిన్నే నీకొక పొత్తిలి చేసి, నీ గొంతుతోనే నీకు జోలపాట పాడుతాయి
శుభ్రమైన వూపిరి పీల్చుకోడానికి నీ శ్వాసకోశాన్ని తుడిచి ఇస్తాయి
రాగం లోని మౌనాన్ని ఎలా ఒక చిన్న సద్దిమూటగా కట్టుకోగలవు?
నీడలు తమను తాము తొక్కుకునే రణగొణ మరకల లోకం లోనికి ఎలా
వెళ్తావిక, వెళ్తే తిరిగి ఎప్పుడొస్తావు ఈ పన్నీటి వంటి కన్నీటి వూహల్లోకి

29-11-12

# గడ్డ కట్టిన జలపాతం

ఏమీ వుండదు, రాసుకోడానికి కాగితమ్ముక్క కూడా దొరకని నిర్జనత్వం
నిన్నావరిస్తుంది
కిటికీ రెక్కల పగుళ్ల లోంచి చలి చలిగా వీచే చీకటి, కాలం ఒక గడ్డ కట్టిన
నల్లని జలపాతం;
ఎన్నెన్ని నీవులో మంచును వొరుసుకుంటూ
ఏ నీ కోసం ఎదురు చూస్తూ నిద్రపోయావో? ఏ కలల జాగిలాల ముందు
పరిగెడుతున్నావో?

చెట్లు కొట్టి వేయబడిన వొక మామిడి తోట మధ్య రీవిగా బోర విరుచుకుని
నిలబడబోయి
అక్కడి ఒక పగిలిన సమాధి గూట్లో నాన్న దీపం చటుక్కున వెలిగినట్లు
వులికిపడతావు;
అక్కడ ఒక కోట కూడా వుంటుంది, మధ్యలో
ఎవరో చదును చేసి ఆముదాలు పండిస్తున్న నీ నేల, చుట్టూ ఇంకెవరెవరో నీ
పూర్వజుల
ఎముకల్లాంటి శిథిల తుపాకి–గూళ్లు. ఎముకల్లోంచి వీస్తూ ఒక ఈల పాట
కూడా వుంటుంది
అప్పుడు నువ్వెక్కడున్నావో నీ వాళ్లకు చెప్పడానికి ఆ ప్రదేశానికి కొండగుర్తులేవీ వుండవు

గుర్తులే కాదు అసలు కొండలేవీ వుండవు;
అంతా పిండి పిండి చదును చదును ఆకాశంలో తడి లేని మేఘాలు, కింద
నిర్జనావాసాలు

ఏదో చెప్పాలనుకుని వచ్చి, దారిలో రాలుతున్న ఆకులతో ఆకలి గొంతు కలిపావు.
చెప్పాల్సిన
నీ మాటల్ని ఇక ఏ దిక్కూ అందించదు. అవి ఏ యేడు సముద్రాలవతలి
మఱ్ఱిచెట్టు తొఱ్ఱ లోని
చిలుకలో ఉంటాయో నీ కెవరూ చెప్పరు
ఎన్నెన్ని రాజ్యాలు తిరిగినా, ఎందెందు వెదకినా, ఎందరు రాకుమార్తెల్ని పెళ్లాడినా,
కత్తి గిర గిర
తిప్పి ఎందరు దుర్మార్గుల్ని ఓడించినట్టు ఎన్ని వెండి కలలు గన్నా, కలల్లేవని
ఎంత దుఃఖించినా.....

17-04-2013

# ఐతే సరే

మనసొక ప్రయోగ శాల, ప్రతి మనస్సూ.  ఏది ఏమని తెలినా తేలాల్సింది అక్కడే
ఇది పెన్నో పుష్పిపన్నో ఆమె తనో పరాయో  నేను నేనో కాదో తేలాల్సిందక్కడే
నేను చూడక ముందు కూడా గగనం వుంది, మొయిలుంది, ఇంకేమేమో వుంది,
నేను లేను.  నేను వుండడం లేకపోవడంలో తేడా అంతే. కేవలం ఒక విశ్వమంతే

ఏది ఏమని తెలినా తేలాల్సింది మన: ప్రయోగశాలలోనే, మిగిలిందంతా వట్టి వూక
ప్రయోగశాలలకు కొదువ లేదు, ఏడొందల కోట్లో ఎన్నో, అన్నిటా నాకు ప్రవేశం లేదు
నన్ను మరేదీ లోనికి రానివ్వదు, రానిచ్చినట్టున్నా కనిపించేది నిజం కాదు, నీడ.
నా లోపలికి వెళ్లడానికి నేను వినా అందరూ అనర్హులే, అది చెప్పను, లోపలికి రా

రమ్మంటానంతే; నీ గురించి నాకేమీ తెలీదు, అలా అంటే వినవని, శభాష్  అన
వని, నా అడుగులో అడుగు వేసి నడవవని, వంటరినని భయపడకుండా నాకు
నువ్వు  తోడై వుండవని, ఇదిగో ఇదంతా నీ గురించే, ఇది నీ కథే, చదూ, నడూ
అని అంటూ వుంటాను. పేజీకొక సారైనా ఈ పుస్తకం నీదే నని, అంతా నువ్వేనని

మళ్లీ కలిసినప్పుడు చెప్పగలనో లేదో, ఇపుడే చెబుతున్నా; నువ్వు ఆమె అతడు
ఎవరి గురించి ఏం చెప్పడానికీ నేను క్వాలిఫైడ్ కాను, బోర్డులు చూసి ఫీజు లేదని
మోసపోకు; సర్దాగా ఓసారి చూసి పోతావా? ఐతే సరే, వచ్చెయ్ లోపలి అద్దాల్లోపలికి

31-10-2013

# ఎందు కివాళ

చే గువేరా గురించి, జంపాల చంద్రశేఖర ప్రసాదు గురించి మాట్లాడాలనిపిస్తోంది
వాళ్లు తప్ప ఇంకేదీ నిజం కాదు కాదని నగరం నడి వీధుల్లో అరవాలనిపిస్తోంది?

అప్పుడే మొయిలు నుంచి జారిన చినుకులా మట్టిని గట్టిగా ముద్దాడాలని
మొదటి సారి గాలి పీల్చిన పాపాయినై చిట్టి పిడికిళ్లతో కెవ్వున పిలవాలని
తెలతెలవారురుఘాము మసక మసక చీకట్లలో ఎర్రని పువ్వుగా వికసించాలని
ఉన్న మకరందం అంతా పంచేసి ఖాళీ రేకుల జెండాలూపుతూ రాలి పోవాలని
మిగిలిందంతా అబద్ధ మబద్ధ మబద్ధమని గగన భేరి మోగించి ప్రకటించాలని...

20-10-2013

# భిక్షుక భోజనం

ఒక పద్యం రాయాలి
సముద్రాలు వెదకాలి రోదసిని గాలించాలి
చితుకులను రగిలించే ఒక పదం కోసం
పదం దొరికితే బతుకు
నడిచి వచ్చిన దారి తుపాన్లు వీచిన ఎడారి, లేవు జాడలు, ఇక, నడవబోయేదా?

మునుపటి గడుసుతనమైనా లేదు, నొప్పికి అడ్డు కట్టగా పూచిక పుల్లైనా లేదు
ఏ ఇల్లైనా ఫరవా లేదు. అక్కడి మాట నా చెవికి తెలిసింది కాకపోయినా సరే
ఒక ఇంటి ముందు నిలబడి ఆక్రోశంగా కొంచెం దప్పిక అడుక్కోవాలని ఆర్తి;
కుదరదు ఎవరికీ చెయ్యి ఖాళీ లేదు

ఎక్కడ్నించో వెక్కిరించి ఏమిటని అడిగావు నువ్వు?
నేనేమనుకుంటున్నానో కాదు, నాకు ఏమనిపిస్తోందో చెప్పమన్నావు
ఏ దండు పేరు చెప్పుకోడానికీ సిగ్గేసి దూర దూరంగా ఒంటరొంటరిగా
కాళ్లీడ్చుతున్న నన్నా అడుగుతావు,
నాకూ కాస్త చోటు చూసుకునే పని కాసేపు ఆపి
నాకేమనిపిస్తోందో నన్ను నేను ఎలా అడగను, నేను విన్నది నీకెలా చెప్పను?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ragile+Veelundani**

* * *